ఓం

పరబ్రహ్మణే నమః

కూపప్రతిష్ఠ



యజమానః పత్న్యాసహ మంగళస్నానం కృత్వా। సంధ్యాది నియమానంతరం బ్రాహ్మణాన్ బంధూంశ్చాహూయ। బంధుభిస్సహాలంకృత్య। భేరీమృదంగ వాద్యఘోషైస్స్వస్తివాచక మంగళపాఠక పుణ్యాహగానాది ఆప్తజనైస్సహ కూపదేశం గత్వా। త్రిఃప్రదక్షిణీకృత్య। అథ ప్రాగ్దేశే గోమయేనానులిప్య। రంగవల్ల్యాదిరలంకృత్య। నూతన వస్త్రేణ మంటప మాసాద్య। తస్యోపరి పంచప్రస్థ పరిమిత తండులాన్నిక్షిప్య। మంటపమధ్యే తామ్రనిర్మితాష్టాదశకలశాన్ సవస్త్రాన్ సప్రతిమాన్ పాత్రాదీని నిధాయ। అఖండదీపారాధనం కృత్వా। ప్రణమ్య। ఆచమ్య। అథ ప్రయోగః। శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం। ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే॥ తదేవ లగ్నం సుదినం తదేవ.... సర్వేభ్యో మహాజనేభ్యో నమః॥ ఆచమ్య.... శుభతిథౌ శ్రీపరమేశ్వరప్రీత్యర్థం శ్రీమాన్ ...... గోత్రః .... నామధేయః। శ్రీమతః.... గోత్రోద్భవస్య....నామధేయస్య మమ ధర్మపత్నీసమేతస్య సకుటుంబస్య। మమ ఇహజన్మని సమస్తపాపక్షయార్థం మమ సమస్త పితౄణాం నరకాదుత్తీర్య। శాశ్వత పుణ్యలోకావాప్త్యర్థం సర్వాభీష్టసిద్ధ్యర్థం ఆచంద్రార్కం వంశాభివృద్ధ్యర్థం ....బ్రహ్మాది సకలదేవతా ప్రీత్యర్థం। సర్వేషాం సకలజంతూనాం యథేష్ట జలభోగసిద్ధ్యర్థం మమ ధర్మార్థ....సిద్ధ్యర్థం కూపప్రతిష్ఠాఖ్యం కర్మ కరిష్యమాణ స్తదంగత్వేన తదాదౌ శుద్ధ్యర్థం.... మహాజనైస్సహ స్వస్తిపుణ్యాహవాచనం కరిష్యే। (ఇతిసంకల్ప్య) ఆదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీమహాగణాధిపతిపూజాం కరిష్యే। గణాధిపతిపూజాం కృత్వా। తతః పుణ్యాహం వాచయిత్వా। (పునస్సంకల్ప్య) ఆచమ్య .... ప్రీత్యర్థం కూపప్రతిష్ఠాఖ్యం కర్మ కరిష్యే। తదంగ ఆచార్యబ్రహ్మఋత్విగ్వరణం కరిష్యే

అస్మిన్ మూపప్రతిష్ఠాఖ్యే కర్మణి ఆవార్యంత్వా మహంవృణే॥ బ్రహ్మ
ణంత్వామహంవృణే॥ వేదపారాయణార్థం ఋత్విజంత్వామహంవృణే।
గుద్రాభిషేకార్థం ఋత్వి ....వృణే॥శ్రీ నవగ్రహజపార్థం ఋత్వి.... ....
వృణే॥ శ్రీ సూర్య నమస్కారార్థం ఋత్వి ....వృణే॥ శ్రీ వరుణజపార్థం
ఋత్వి.... వృణే॥శ్రీ రుద్రసూక్తార్థం ఋత్వి....వృణే॥ఇత్యష్టౌబ్రాహ్మ
ణాన్ వృణుయాత్ ॥ మంటపస్యపశ్చాత్ ప్రాఙ్ముఖోపవిశ్య। మంటప
మధ్యే ప్రధానకలశం నిధాయ। నూతనవస్త్రిమావేష్ట్య। తత్కలశే
పంచపల్లవాని నారికేళంచనిక్షిప్య॥ అథ తామ్రనిర్మిత సప్తదశకలశాన్
సవస్త్రాన్ సప్రతిమాన్ మంటపస్యప్రాగాదిక్రమేణనిధాయ। హరిద్రా
కుంకుమాదిభి రలంకృత్య॥ అథ కూపసమీపదేశే నూతనవస్త్రిమావేష్ట్య।
ఆదౌ హరిద్రా కుంకుమాదిభి రలంకృత్య। భూమిర్భూమ్నా.... ....
వియంతు। ఇతిమంత్రేణ భూమింస్పృష్ట్వా॥శ్లో॥ విష్ణుశక్తిసముత్పన్నే
శంఖవర్ణే మహీతలే। అనేకరత్నసంపన్నే భూమిదేవి నమోస్తుతే॥
ఆదౌ భూప్రార్థనంకృత్వా ॥ అథ రుద్రకలశం వరుణకలశం సంస్థాప్య
తత్ర ధాన్యరాశిం నిక్షిప్య। యేనశోకాయ.... భగమ్। ఇతిమంత్రేణ
ధాన్యరాశిం పరికల్ప్య॥ తంతుంతన్వన్నితి తంతునావేష్ట్య। తంతుం
....జనం। పునస్సంకల్ప్య। ఏవంగుణ....ప్రీత్యర్థం మస్మిన్ కూపప్రతి
ష్ఠాంగభూతం నాందీశోభనదేవతా ముద్దిశ్య ప్రీత్యర్థం నాందీ ఆహ్వా
నాఖ్యం కర్మకరిష్యే॥శ్లో॥ గౌరీపద్మాశచీమేధాసావిత్రీవిజయాజయా
దేవసేనాస్వధాస్వాహా మాతరోలోకమాతరః॥ ధృతిః పుష్టిస్తథాతుష్టి
రాత్మనఃకులదేవతాః। గణేశేనాధికాహ్యేతా వృద్ధౌపూజ్యాస్తుషోడశ
బ్రాహ్మీమాహేశ్వరీచైవ కౌమారీ వైష్ణవీతథా। వారాహీచ తథేం
ద్రాణీ చాముండాసప్తమాతరః। ఇతిగణేశపూర్వ గౌర్యాది షోడశ
బ్రాహ్మ్యాది సప్తచనామభి ర్మాతౄరావాహ్య॥ అత్రదేవతాః నాందీ
ముఖాః నాందీవృద్ధ ప్రపితామహీ వృద్ధప్రపితామహా మాతుః పితా
గోత్రాః నాందీముఖాః నాందీ। నాందీవృద్ధప్రపితామహమాతుఃపితా
మహా మాతుః ప్రపితామహాః పత్నీసమేతాః గోత్రాః నాందీముఖాః
నాందీ॥ ఉభాభ్యాముభాభ్యాం సత్యవసుసంజ్ఞిక విశ్వేదేవాంశ్చ ఆవా

ద్రవ్యేణ హిరణ్యాద్రివ్యేణవా- అశుయత్ర ప్రత్యర్థంయథాశక్తిహిరణ్యం ....తుభ్యమహం సంప్రదదేనమమ॥ అథ మంటపారాధనం కుర్యాత్ ॥ ఆచమ్య.... ఏవంగుణ....శ్రీపరమేశ్వరప్రీత్యర్థంసకలపాపసంరక్షణార్థం బ్రహ్మాది సకలదేవతా ప్రీత్యర్థం సర్వాభీష్టసిద్ధ్యర్థం వంశాభివృద్ధ్యర్థం గృహప్రతిష్ఠాంగ త్వేన మంటపారాధనంకరిష్యే॥ [పునస్సంకల్ప్య] ఏవం గుణ....బ్రహ్మాది సకలదేవతాప్రీత్యర్థం గృహప్రతిష్ఠాప్రతిమాశోధనం కరిష్యే ॥ శ్లో॥ దధిసర్పిమధుక్షీరైః శర్కరేణఫలైస్సహ ॥ ప్రక్షాళనం ప్రకుర్వీత ప్రతిమాంశోధయేత్తతః॥ మంత్రః॥ ఆప్యాయస్వ ....త్వాగ్ం వాసః ॥ ఇతి పంచామృతేన శుద్ధోదకేన ప్రక్షాళ్య ॥ ఆదౌ గణపతి మావాహ్య ॥ శ్లో॥ ఉత్తమంగణనాథస్య పూజాసంపత్కరీశుభా। భక్తా భీష్టప్రదాతిస్మా ధ్యాయేత్తంవిఘ్ననాయకమ్ ॥ మం॥ గణానాంత్వా.... సాదనమ్॥ గణపతిమావాహయామి స్థాపయామి పూజయామి ॥ ఆకల శేషు....ఓమ్॥ ఆనోభద్రాః....దివేదివే॥ అగ్నింమిత్రావరుణా.... .... రదమ్ ॥ ఇతి మంత్రైః మంటపమధ్యే వరుణకలశం తత్పుర్వే బ్రహ్మ కలశం తదుత్తరతః విష్ణురుద్ర గౌరీలక్ష్మీ సరస్వతీ ఇంద్రాద్యష్టదిక్పా లక కలశాన్ సంస్థాపః యాఃప్రవతో....భవంతు॥ ఇతి జలేనాపూర్య॥ కుశేన పల్లవేనవా జలసంస్పృశ్య ॥ తీర్థమావాహ్య ॥ నూతనవస్త్ర మావేష్ట్య॥ అభిమంత్రయేత్ ॥ఇమంమేగంగే .... యా॥ గంగాద్యా స్సరితస్సర్వాః సముద్రాశ్చతథాసదాః । ఆయుంతుయజమానస్యదురిత క్షయకారకాః ॥ పృథివ్యాం యాని తీర్థాని యాని పాతాళమండలే । ఆయాంతు తానిసర్వాని యానివా సూర్యమండలే ॥ ఇత్యావాహ్య ॥ ఆపోవాఇదగ్ంసర్వం.... రాపఓమ్ ॥ ఇతిమంత్రేణ జల మభిమంత్ర్య ॥ కలశేషు॥ తత్సవితుర్వరేణ్యం....యాత్ ॥గోమూత్రం॥ గంధద్వారాం ....యమ్॥ గోమయం॥ ఆప్యాయస్వేతి క్షీరం ॥ దధిక్రావ్ణ్ణేతి దధి ॥ ఘృతంమిమిక్షిరేతి ఘృతం॥ ఇతి పంచగవ్యానిక్షిప్త్వా ॥ ఆప్యాయస్వేతి పంచామృతాని నిధాయ ॥ రువతీభీమో ...గవ్యే ॥ ఇతి పంచత్వచః॥ ప్రవోయజ్ఞేష్వితి పంచపల్లవాని ॥ ఉద్ధృతా...గతం ॥ ఇతి పవిత్ర మృత్తికాః ॥ రేతంవో....కృతి॥ ఇత్యక్షతౌ ధీ॥ఓషధయ... ....మసి॥

ఇత్యాదిభిర్యవ గోధూమ మాషముద్గాదిధాన్యాని। కాండాత్కాండా త్ప్రరోహంతీచ ఇతి దూర్వాః॥ గంధద్వారాం ....యం। ఇతి చంద నాది సుగంధద్రవ్యాణిచ। దేవస్యత్వా....భ్యామ్। ఇతి కుశోదకమ్। పునంతుమా ....వత్। ఇతి కుగ్రంధిమ్। హిరణ్య .... స్మై। ఇతి హిరణ్యం॥ సహిరత్నాని .... మహేనవరత్నానియాః ఫలినిర్యా.... ....సః। ఇతి ఫలపుష్పాణి। ఏతద్ద్రవ్యాణి కలశేషుక్షిప్త్వా। కలశాన్ స్పృష్ట్వా జపేత్। తతః ప్రతిమానావాహ్య।శ్లో। బ్రహ్మాణం రక్త గౌరాంగం చతుర్వక్త్రం జగత్ప్రభుం। అక్షసూత్రకమండలికాభీతివరపాణినం విచింతయేత్।మంత్రః॥బ్రహ్మదేవానాం.... రేభత్।బ్రహ్మాణం సాంగం ....మి॥శ్లో। ఆగచ్ఛాగచ్ఛ దేవేశ తేజోరాశే జగత్పతే। క్రియమాణాం మయాపూజాం గృహాణసురసత్తమ। మంత్రః॥ ఓం నారాయణాయ విద్మహే....ప్రచోదయాత్। శ్రీ లక్ష్మీనారాయణం సాంగం ....మి॥ శ్లో। పురీశ్రద్ధావతీయస్య ప్రియభార్యాచ కాళికా। నక్రవాహఃపాశధరో వరుణఃపశ్చిమేశ్వరః॥ఓం ఇమం మేవరుణ....చ కే। వరుణకలశే- వరుణ దేవతామావాహ్య। వరుణం సాంగం ....మి॥శ్లో। జ్వాలామాలా పరి వృతం వహ్నిమండలమధ్యగం। ధ్యాయేత్కళాదశయుతం శక్తిధారిణ మీశ్వరమ్। ఓం కద్రుద్రాయ। ప్రచేతసే ....హృదే। రుద్రకలశేరుద్ర మా....మి। తతః రుద్రసూక్తం పఠిత్వా ॥శ్లో। పద్మాసనః పద్మకరో ద్విబాహుః పద్మద్యుతి స్సప్తతురంగవాహః। దివాకరోలోకగురుః కిరీటీ ప్రసీదతాన్మే భగవాన్ దినేశః॥మంత్రః॥ఆకృష్ణేనరజసా.... భువనాని పశ్యన్। సూర్యగ్రహం సాంగం....మి॥శ్లో॥శ్వేతాంబర శ్శ్వేతవిభూషణ శ్చాఢ్యో గదాధర శ్శ్వేతరుచిర్ద్విబాహుః। చంద్రస్సుధాత్మావరదః కిరీటీ శ్రేయాంసిమహ్యంప్రదదాతు దేవః॥మంత్రః॥ఆప్యాయస్వసమేతు తే.... సంగథే। చంద్రగ్రహం సాంగం ....మి॥శ్లో॥ రక్తాంబరో రక్తవపుః కిరీటీ చతుర్భుజో మేషగమోగదాభృత్। ధరాసుతశ్శక్తిధర స్త్రిశూలీసదా మమస్యాద్వరదః ప్రశాంతః॥ అగ్నిర్మూర్ధా ....జిన్వతి। అంగారకగ్రహం సాంగం....మి॥శ్లో॥ పీతాంబరఃపీతవపుఃకిరీటీ చతుర్భుజస్సౌర్యమతిర్గదా భృత్। చర్మాసిధృక్సోమసుతస్సదామే సింహాధిరూఢో వరదో బుధ

స్యాత్ ॥మం॥ ఉద్బుధ్యస్వాగ్నే .... మేతమ్॥ బుధగ్రహం సాంగం
.... మి॥శ్లో॥ పీతాంబరః పీతవపుః కిరీటీ చతుర్భుజో దేవగురుః ప్రశాంతః॥
తథాసి దండంచ కమండలుంచ తథాక్షసూత్రం వరదోస్తుమహ్యమ్
మం॥ బృహస్పతే అతియదర్యో .... చిత్రమ్॥ బృహస్పతిగ్రహం సాంగం
...మి॥శ్లో॥ శ్వేతాంబరశ్శ్వేతవపుః కిరీటీ చతుర్భుజో దండధరశ్చ శుక్రః।
తథాక్షసూత్రంచ కమండలుంచ జటాశ్చబిభ్రద్వరదోస్తుమహ్యమ్
మం॥ శుక్రం తే అన్యద్యజతం తే....రస్తు॥ శుక్రగ్రహం సాంగం....మిః॥
శ్లో॥సూరాత్మజశ్శ్యామవపుః కిరీటీ ఎరేషుబాణాసనఖడ్గపాణిః। గృధ్ర
సనః క్రూరతనుః కృపావాన్ ప్రసీదతాన్నో భగవాన్ ససౌరిః॥మంత్రః॥
శమగ్నిరగ్నిభిస్కర .... ఆపశ్రిధః॥ శనైశ్చరగ్రహం సాంగం... మి॥
శ్లో॥ కృష్ణాంబరః కృష్ణవపుః కిరీటీ కరాళవక్త్రః కరవాలశూలీ। చతుర్భుజ
శ్చర్మధరశ్చనీల సింహాధిరూఢో వరదోస్తు రాహుః॥ మం॥ కయానశ్చిత్ర
....వృతా॥ రాహుగ్రహం సాంగం .... మి॥శ్లో॥ ధూమ్రోద్విబాహు
ర్వరదో గదాభృత్ కపోతసంస్థో వికృతాననశ్చ కిరీట కేయూరవిభూషి
తాంగః సచాస్తు మే కేతురయం ప్రశాంతః॥మం॥ కేతుంకృణ్వన్ ....
యథాః॥ కేతుగుణం సాంగం........ మి॥ తతః ఇద్రాద్యష్టదిక్పాలకా
నావాహ్య॥శ్లో॥ ఇంద్రోమరావతీనాథః శచీదేవ్యాస్తునయకః। వజ్రా
యుధశ్చ ప్రాచీశస్తస్యచైరావతో గజః॥ ఓంఇంద్రంవో విశ్వతస్పరి ....
.... కేవలః॥ ఇంద్రం లోకపాలక మావాహయామి స్థాపయామి పూజా
యామి॥శ్లో॥ అగ్నిస్తేజోవతీవాస స్వాహాదేవ్యాః ప్రియః పతిః। మేషా
రూఢశ్శక్తిధరః దిశ్యాగ్నేయాం ప్రతిష్ఠితః॥ ఓంఅగ్నిందూతంవృమహే
....సుక్రతుం॥ అగ్నిం లోకపాలకమా....మి॥శ్లో॥ యమస్సంయమని
నాథః శ్యామలాయామనః ప్రియం। దండభృనహిషారూఢో దక్షిణాస్యాం
దిశిస్థితః॥ ఓం యమాయసోమగ్ం సు....రంకృతః॥యమంలోకపాలక
మా....మి॥శ్లో॥కృష్ణాంగనాపురంయస్యదీర్ఘాభార్యానరోహాయః। శస్త్ర
కుంతో నిరృతిశ్చ నైరృత్యాం దిశిసంస్థితః। ఓం మూషణః పరా....తృష్ణ
యాసహ॥ నిర్ఋతింలోకపాలకమా....మి॥శ్లో॥ పురీశ్రద్ధావతీయస్య
ప్రియభార్యాచకాళికా। నక్రవాహః పాశధరో వరుణః పశ్చిమేశ్వరః॥

ఓం ఇమంమేవరుణ.... చ కే । వరుణం లోకసా....మి ।శ్లో। వాయు
గ్గంధవతీనాథః కించతప్యాంజనాప్రియా । సారంగవాహో ధ్వజభృత్
వాయ వ్యాందిశివర్తతే । ఓం తవవాయూవృ....వృణీమహే। వాయు
లోకపాలకమా........మి ।శ్లో। కుబేర శ్చాలకాయంతు చిత్రరేఖా
ప్రియాంగనా । హయోరూఢః ఖడ్గధరః ఉదీచ్యాందిశిప్రర్తతే। ఓం
సోమోధేనుగ్ం....దస్మై। కుబేరం లోకపాలకమా....మి।శ్లో। యశో
వతీశఈశానః పార్వతీపరమేశ్వరః । ఈశాన్యాందిశిసంభాతివృషారూఢ
స్త్రిశూలభృత్ ।ఓం తమీశానంజగత....స్వస్తయే । ఈశానం లోక
పాలకమా....మి ।శ్లో। ఉత్తుంగవృషభారూఢం పద్మపత్రాయతేక్షణం
క్షేత్రపాలమహంవందే సర్వారిష్టస్యశాంతయే । ఓం క్షేత్రస్యపతినా
వయగ్ం....దృశే । క్షేత్రపాలకమా....మి ।శ్లో। ఊర్ధ్వస్థితం మహా
కాయం అంతరిక్షేమరుత్పథే। పూజయేద్భక్తియుక్తంచ మనోగతవిధా
యినమ్ । ఓం ఊర్ధ్వోఊషుణః....మహే । ఊర్ధ్వపురుషమా....మి ।
శ్లో। చిత్రవర్ణాంధరాంసౌమ్యాంసర్వసస్యాలయాం శుభాం । చింతయే
ద్భక్తిమానక్త బలయుక్తకరాంబుజామ్। ఓం స్యోనాపృథివీ....థా ।
పృథివీమా....మి ।శ్లో। ప్రదక్షిణందక్షిణాథః కరాదాదభ్యబిభ్రతం ।
గదాబ్జశంఖచక్రాణి క్రమాదిష్ణుంసితంభజే। ఓం ఇదంవిష్ణు....సురే
విష్ణుమా....మి।శ్లో। క్షీరాబ్ధిపుత్రికేదేవి సర్వదేవసుపూజితే । మతూ
జాంగ్రహ్యతాందేవి సుస్థిరేగమలాసనే।ఓం సక్తుమివతితఉ........వాచి।
లక్ష్మీమా....మి ।శ్లో। జ్వాలామాలాపరివృతం వహ్నిమండలమధ్యగం
ధ్యాయేత్ ద్వాదశయుం శక్తిధారిణమీశ్వరమ్। ఓం కద్రుద్రాయప్రచే
తసే....హృదే ।రుద్రమా....మి ।శ్లో। గౌరీంసువర్ణవర్ణాభ్యాం స్వర్ణ ।
పద్మసువాసినీం । పాశాంకుశధరాం భూతి ధరాసచశివవల్లభామ్।ఓం
గౌరీమిమాయ....వ్యోమన్ గౌరీమా........మి । అథ కలశప్రదేశే
బ్రహ్మవిష్ణురుద్రగణపతి క్షేత్రపాలక అథయంకరవాస్తుపురుష సర
స్వతీ వరుణదేవతా ఆవాహయేత్ ।శ్లో। పద్మాసనం చతుర్వక్త్రంద్వి
చతుర్బాహు సమేవచ। బ్రహ్మసూత్రోలంధ్యాయేద్వేదాన్వేదసలత్పరం।
బ్రహ్మదేవానాం.... రేథః బ్రహ్మణాం సాంగం....మి।శ్లో। గరుత్మ

ధ్యానారూఢం శంఖచక్రధర హరిం। పీతాంబరం హృదింధ్యాయే త్సర్వాభీష్టస్యసిద్ధయే॥ విష్ణోర్నుకం.... వైష్ణవమసి విష్ణవే త్వా। విష్ణుం సాంగం.... మి ॥శ్లో॥ త్రినేత్రం జటిలం హస్తే చర్మాంబరధరం శివం। శూలహస్తం వృషారూఢం ధ్యాయామి గిరిజాపతిమ్। కద్రుద్రాయ హృదే! రుద్ర.... మి ॥శ్లో॥ ఏకదంత గజముఖం శుండాలం మోదక ప్రియం। శూర్పకర్ణం నమస్యామి శిరసాఖువరస్థితమ్॥మం॥ ఓంగణా నాంత్వా ....పాదనమ్ ॥ శ్రీగణపతిమా....మి ॥శ్లో॥ ఉత్తుంగవృషభా రూఢం పద్మపత్రాయతేక్షణం। క్షేత్రపాలమహం వందేసర్వారిష్టస్య శాంతయే ॥మం॥ క్షేత్రస్య.... ....దృశే॥ క్షేత్రపాలకమా.... .... మి॥ శ్లో॥ ఆనమ్రజనసందోహ భీతివ్రాతవినాశనం। అభయంకరమీ దేహం సతతం సౌఖ్యదాయకమ్ ॥మం॥ యతఇం దభయామహే.... విమృధో జహి ॥ అభయంకరమా....మి ॥శ్లో॥ మానదండకరాజ్ఞేన వహంతం భూమిశోధకం। వందేహం వాస్తుపురుషం శయానం శయనే శుభే॥ మం॥ వాస్తోష్పతే ప్రతిజ్ఞా....శం చతుష్పదే॥ వాస్తుపురుషమా....మి॥ శ్లో॥ వాణీ సర్వజగద్ధా సర్వవిద్యాప్రదాయినీ జిహ్వాగ్రేవసమే లక్ష్మి సుస్థి రేకమలాసనే ॥మం ప్రణో దేవీసరస్వతీ....వతు ॥ సరస్వతీమా.... యామి॥ అస్య శ్రీవరుణాధిదేవతా ప్రాణప్రతిష్టాపన మహామంత్రస్య బ్రహ్మవిష్ణుమహేశ్వరా ఋషయః। ఋగ్యజుస్సామాఽథర్వణాని ఛందాసి....పరబ్రహ్మ ప్రాణశక్తిర్దేవతా। ఆం బీజం। హ్రీం శక్తిః। క్రోం కీలకం। శ్రీవరుణదేవతా ప్రాణప్రతిష్ఠాసిద్ధ్యర్థే జపేవినియోగః।

అం కం ఖం గం ఘం ఙం పృథివ్యాప్తేజోవాయు రాకాశాత్మనే అంగుష్ఠాభ్యాంనమః। ఇం చం ఛం జం ఝం ఞంశబ్దస్పర్శ రూప రస గంధాత్మనే తర్జనీభ్యాంనమః। ఉం టం ఠం డం ఢం ణం త్వ క్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణాత్మమధ్యమాభ్యాంనమః॥ ఏం తం థం దం ధం నం వాక్పాణిపాదపా యూప స్థానాత్మనే అనామికాభ్యాంనమః। ఓం పం ఫం బం భం మం మనో బుద్ధి చిత్తాఽహంకారాత్మనే కనిష్ఠికాభ్యాంనమః॥ అం హం సం క్షం శం వచనాదాన విసర్గానందాత్మనే కరతలకరపృష్ఠాభ్యాంనమః॥ అం కం గం ఘం ఙం

పృథివ్యాపస్తేజో వాయురాకాశాత్మనే హృదయాయనమః॥ ఇం చం ఛం జం ఝం ఞం శబ్దస్పర్శరూపరసగంధాత్మనే శిరసేస్వాహా॥ ఉం టం ఠం డం ఢం ణం త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణాత్మనే శిఖాయైవషట్॥ ఏం తం థం దం ధం నం వాక్పాణిపాదపాయూపస్థానాత్మనే కవచాయహుమ్॥ ఓం పం ఫం బం భం మం మనోబుద్ధిచిత్తాహంకారాత్మనే నేత్రత్రియాయవౌషట్॥ అం యం రం లం వం శం షం సం హం ళం క్షం వచనాదానవిసర్గానందాత్మనేఅస్త్రాయఫట్॥భూర్భువస్సువరోమితిదిగ్బంధః॥ శ్రీవరుణదేవతాప్రాణఇహప్రాణాః॥ ఓం ఆం హ్రీం క్రోం యరలవశషసహోం॥ సర్వేంద్రియాణి వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణరేతో బుద్ధ్యాదీని సుఖంచిరంతిష్ఠంతుస్వాహా॥ అసునీతే.... వ్యాయతే॥ స్థిరోభవ......స్థిరాసనంకురు॥శ్లో॥ మేధాధిపజ్ఞానరూప వరుణప్రాణదాయకః। శతధిష్ణ్యసంకాశ ఈప్సితందేహిమేసుఖమ్॥ ఇతివరుణప్రార్థనంకృత్వా॥శ్లో॥ దిగ్దేవతాసమాయుక్తం సురాసురసమస్కృతం ధ్యాత్వైవమాత్మానం సమ్యగ్రుద్రస్వరూపిణమ్॥ తత్ర రుద్రపూజాదికం కుర్యాన్నమశ్శంభవేతిచ॥ తత్ఫలంతు॥ స్వర్ణస్తేయాత్పూతోభవతి బ్రహ్మహత్యాయాః పూతోభవతి॥ కృత్యాకృత్యాత్పూతోభవతి॥ అనవజ్ఞానమాప్నోతి సంసారార్ణవతారకం। తస్మాదేవంవిదిత్వైవ కైవల్యఫలమశ్నుతే ఇతి॥శ్లో॥ రుద్రాధ్యాయీ భవేద్యస్తు మాసమేకం తంత్రితః। ప్రాయశ్చిత్తంభవేదేతద్బ్రహ్మహత్యాదినాశనం॥ ఇతి పరాశరపురాణాత్॥ రుద్రపూజాదికంకర్తవ్యమ్॥

రుద్రస్య వామభాగే॥శ్లో॥ కాత్యాయనీనమస్తుభ్యం కాలకంఠప్రియస్సదా। పాహిమామీశ్వరీరూపం పార్వత్యైతే నమోనమః॥ గౌరీమిమాయ....మణ॥ గౌరీమా.... మ॥శ్లో॥ ఇంద్రంగజవరారూఢం వజ్రపాశవరాభయం। కరైశ్చతుర్భిర్దధతం జ్యేష్ఠాధీశ్వరమాశ్రయే॥ ఇంద్రో జ్యేష్ఠామితిపూజా॥ఇంద్రోజ్యేష్ఠామనక్షత్ర.... ఉరుంకృణోతు యజమానాయలోకమ్॥ మంటపస్య ప్రాగ్భాగే ఇంద్రకలశే ఇంద్రమావాహ్య॥ అసునీతే ....వ్యాయతే॥ మంటపస్థితఆవాహితసర్వేభ్యో దేవేభ్యోనమః॥ స్థిరోభవ వరదోభవ సుముఖోభవ సుప్రసన్నోభవ....

స్థిరాసనంకురు పురుషసూక్తవిధానేన.... పూజాదికం కుర్యాత్ ॥ శివ సహస్రనామ పూజాదికం కుర్యాత్ ॥ క్షీరాన్నంనివేద్య॥అథకూపస్య పూర్వభాగే యజమానప్రమాణేన యూపస్తంభం ప్రతిష్ఠాప్య ॥ సంపూజ్య । అథ కూపపూజాదికంకుర్యాత్ ॥ తతః వేదపారాయణ రుద్రపారాయణాదికం కుర్యాత్॥ అనంతఫలమితి ॥ .... హిరణ్యశృంగం వరుణంప్రపద్యే.... అహమేవాహపి మాంజుహోమిస్వాహా ॥ ఆచమ్య తతః బ్రహ్మసూక్తం ॥ విష్ణుసూక్తం సహస్రపరమాదేవీ .... బృహత్సోమోవా వృథేసువానఇందుః॥ అథ ఆయుస్సూక్తాదికంజపేత్ ॥.... తత-స్తానమో బ్రహ్మణ ఇతితిరుక్త్వా॥ అగ్నిశ్చజాతవేదాశ్చేతి యూపమభిమంత్ర్య అగ్నిశ్చజాతవేదా.... యఏవంవేద॥ తతః రుద్రగాయత్రీం జపిత్వా ॥ వసోర్ధారా ఇతిమంత్రేణ ఆజ్యలేపనంకృత్వా॥ వసోర్ధారా....వి॥ తతః శుద్ధోదకేన ప్రక్షాళ్య । హరిద్రాకుంకుమాదిలేపనం కృత్వా॥ విష్ణోరరాటమసీతి దర్భరజ్జుంబధ్నీయాత్ ॥ విష్ణోర.... త్వా ॥ భూమిర్భూమ్నేతి భూమిమభిమంత్ర్య ॥ భూమిర్భూ.... యయ్వ ॥ శ్లో॥ సర్వౌషధినమాక్రాంత ఫలపుష్పప్రవర్ధనీ ॥ సర్వసస్యాది ఫలతే ధాత్రిమాతర్నమోతే ॥

ఓం మావోరిష........మూలమధ్యాగ్రం-దంపతీ ఆచార్యశ్చ గృహీత్వా ॥ మావోరిష....మసి ॥ (కర్తా) నవధాన్యాని నవరత్నాని గర్తేపూరయిత్వా॥ మంగళవాద్యఘోషైస్సుముహూర్తకాలే ధ్రువంత ఇతిమంత్రేణ యూపంప్రతిష్ఠాప్య ॥ ధ్రువంతే-ఆయుంచబ్రహ్మణస్పతిః కూపప్రతిష్ఠాముహూర్త....స్తు॥ వామదేవాయనమః ఇతిఖాతంమృదా పూరయిత్వా ॥ యూపస్తంభం షోడశోపచారైస్సంపూజ్య ॥ తతః ప్రార్థయేత్ ॥శ్లో॥ యూపత్వంజ్ఞానవంతంచ మతిమంత కులోత్తమం కురుమేదేహిసద్గోష్ఠిం పుత్రపౌత్రమనోరథాన్ ॥ కూపస్యపూర్వాది । పీతా, రక్తా । ఉత్పలా । శ్వేతా । ధూమ్రా । నీలా । స్ఫటికా । కృష్ణా । అష్టదిక్ష్వష్టపతాకాః సంస్థాప్య ॥ మధ్యేరక్తాబ్రహ్మణే । ద్విహస్తమాత్రాకారైర్దీర్ఘికాషోడశాంగుళాస్యుః । చతుర్వింశత్యంగుళాత్మనా స్వహస్తేన మానదండేనవాకుర్యాత్ ॥ అష్టాపపావన్యేవః

ధిష్ణియేష్వాపదధాత్యష్టా శఫాఃపశవః పశూనేవావరుంధే షణ్మాజ్ఞాలీ
యేనద్వాబుతవ ఋతవఃఖలువై దేవాః॥ తతః ఇందాద్యష్ట దిక్ష్వష్ట
పతాకాన్నిధాయ । ఏతస్మిన్దినే రాత్రౌ జాగరణంకృత్వా । ప్రభాతే
స్నాత్వాచమ్య ॥ శుభవస్త్రాణిధృత్వా । సంధ్యాది నియమానంతరం
కూపదేశంగత్వా ॥ ఏవంగుణ....ర్థం సర్వేషాం ప్రాణిపంరక్షార్థం
వరుణదేవతాది సలకదేవతాది సకలదేవతా ప్రీత్యర్థం । కూపప్రతిష్ఠా
సిద్ధ్యర్థం సమిదాజ్య చరువ్రీహిభిః చతుర్విధహోమ కరిష్యే ॥ తదంగ
అగ్నిప్రతిష్ఠాపనాదికం కరిష్యే ॥ ఉల్లేఖనాది సర్వకృత్వా ॥ తత్రప
ట్పాత్రప్రయోగం కుర్యాత్ ॥ హోమార్థ ఋత్విగ్వరణంకృత్వా॥
అగ్నింధనాది షట్పాత్రప్రయోగాద్యాజ్య భాగాంతపర్యంతంకృత్వా
తత్రస్సుచ్యుపస్తీర్య-చరుమథ్యాద్వికవదాయ- అభిఘార్య ॥ అగ్నయే
స్వాహా॥ అగ్నయఇదం॥ పునస్స్రుచ్యుపస్తీర్యాభిఘార్య ఇమంమేవరుణ
....చ కేస్వాహా॥ వరుణాయేదం॥ ఇద్యష్టోత్తరశతం హోమంకుర్యాత్॥
తతః ॥ ఇమంమే....రాచకేస్వాహా ॥ వరుణాయేదం ॥౧౨ ॥ త్వంనో
అగ్నేముగ్ధ్యస్మత్స్వాహా॥ అగ్నీవరుణాభ్యామిదం ॥౧౨ ॥ సత్వాన్నో
ఏధిస్వాహా ॥ అగ్నీవరుభ్యామిదం ౧౨ ॥ యచ్ఛిద్ధితే .... ప్రియాస్వా
హా ॥ వరుణాయేదం ॥౧౨॥ ఉత్తమవరుణ ....స్యామస్వాహా ॥
వరుణాయాదిత్యా యేదం॥ అవతేహేడోవరుణ .... తానిస్వాహా॥
వరుణాయేదం ॥౧౨॥ ఉద్వయంతమసస్పరి.... జ్యోతిరుత్తమగ్ స్వాహా॥
సూర్యాయేదం ॥౧౨॥ ఉదుత్యం జాతవేదసం.... దృశేవిశ్వాయ సూ
ర్యగ్ స్వాహా॥ సూర్యాయేదం ॥౧౨॥ చిత్రందేవానాముదగా.... జాత
స్తస్థుషశ్చస్వాహా ॥ సూర్యాయేదం ॥ ౧౨॥ తతః నవగ్రహహోమం
అష్టావింశతిసంఖ్యయాజుహుయాత్ వాస్తోష్పతే ....చతుష్పదేస్వాహా
వాస్తుపురుషాయేదం ॥ (౨౮ మాఱులు) ఇహైవ సంమావియోషం
విశ్వమాయుర్వ్యశ్నుతం॥ మహ్యఇంద్రస్స్వస్తయేస్వాహా॥ ఇంద్రాయే
దం ॥ తతః అష్టదిక్పాలక హోమంకుర్యాత్ ॥తతః జయాదిహోమం
కుర్యాత్ ॥ అథ కూపస్య పూర్వద్వారంగత్వా ॥ ఇంద్రహో ....ల

పూర్వదిగ్భాగే ఇంద్రాయనమః ఇంద్రబలిందదామి ॥ ఇత్యష్టశ్వాలక మంత్రైః ॥ అష్టదిక్షు ప్రత్యేకంబలిందద్యాత్ ॥

తతః పూర్ణాహుతిః ॥శోభనద్రవ్యాణి అగ్నిసమీపేనిధాయ ॥ సంపూజ్య ॥ ద్వాదశగృహీతే నాజ్యేన స్రుచంపూరయిత్వా॥ సప్తతే అగ్నేసమిధ....ఘృతేనస్వాహా॥ అగ్నయేస ప్తహోత్రఇదం ॥పూర్ణాహుతి ముత్తమాం జుహోతిసర్వం వై పూర్ణాహుతిః ....వరుంధే॥పూర్ణాహుతిః ముహుర్తస్సు ముహూర్తో అస్త్విత్వనుగృహ్ణంతు ॥ పూర్ణాహుతి.... అస్తు॥ అదితేన్వ గ్గంధ్వాః....ప్రసావీః ॥ ప్రణీతా న్నవఅతీయ ॥ సదసిస న్మేభూయాస్న ...ష్టాః ॥ యేన దేవాః పవిత్రేణ.... మార్జయంతాం॥ సముద్రంవః ప్రహిణోమి....చిమత్స్వయః॥ కంజలా పూర్జప్రితమాన యతి....కృశోప్వతిష్ఠతి॥ అక్షతాం....నమమ॥ప్రదక్షిణ నమస్కారాః కృత్వా॥పునః పూజాదికంకుర్యాత్॥ గోదాన శతదాన మహాదానాని స్వశక్త్యానుసారేణకుర్యాత్॥ వరుణప్రార్థనం ॥శ్లో॥ ఆయుర్బలం యశో వర్చః ప్రజాఃపశువసూనిచ॥ బ్రహ్మప్రజ్ఞాంచ మేధాంచత్వన్నో దేహి జలాధిప ॥ ఇతి యజ్ఞేనయజ్ఞమితి మంత్రేణ కలశానుద్వాస్య॥ తత జలచరపాత్రమాదాయ॥ కూపదేశంగత్వా ॥ ప్రాఙ్ముఖస్సన్ ॥ మత్స్య మండూక కూర్మనుకరై స్సువర్ణ రజతేనయధావిభవానుసారేణకృత జలచరాణిగృహీత్వా ॥ అపోవా ఇదగ్ం....రాపఃఓం ॥ ఇత్యాపోభి మంత్ర్య ప్రవేపామా....ఇతిమత్స్యాన్ ॥ యాతూకూర్మ ముపదధాతి॥ ఇతి కూర్మం ॥ మండూకో యదభీవృష్టః ఇతి మండూకం ॥ ఇతిజలచ రాణి కూపేనిక్షిపేత్ ॥ యజమానస్సర్వజనై స్సహ కూపస్యతిః ప్రద క్షిణంకృత్వా హోమశేషం ఆచార్యాయ దద్యాత్ ॥ వరుణకలశోద కేన దంపతీ శిరసిమార్జయిత్వా ॥ ఇమంమే.... కే॥ ఆపోహిష్ఠా....న॥ పవమానస్సు.... మితోసి....వరుణోసి.... మార్జనంకుర్యాత్ ॥ అప ద్వా....భేషజం ॥ ఇతి కలశోదకం [శరీరశుద్ధ్యర్థం] పీత్వా॥

మంటపదేవతా ॥ యస్థానం ప్రతిష్ఠాపయామి ॥ ఆచార్యాయ మంటపదానందద్యాత్ ॥ బ్రాహ్మణేభ్యో ఋత్విగ్భ్యో దక్షిణాంద ద్యాత్ ॥ మంటపస్థిత కలశాన్ బ్రాహ్మణేభ్యోదద్యాత్॥ స్వశక్త్యను

సారేణ బ్రాహ్మణసమారాధనం కుర్యాత్ । ఆచార్యాయ బ్రహ్మత్వ మంత్రజపదక్షిణాం దద్యాత్ । అథ ఉదకకుంభ దానం దద్యాత్ । నూతన వస్త్రాణిధారయిత్వా । బ్రాహ్మణాశీర్వాదః బ్రాహ్మణైర్బంధుభిస్సహ స్వయంభుంజీత ॥ ఏవం యథోక్తవిధినా ప్రతిష్ఠాం కుర్యాత్ । ఏత త్ఫలం శ్రీపరమేశ్వరార్పణమస్తు । తథాస్తుప్రాహ । కూపదేశేనాక్షతో దకంత్యజేత్ । సర్వసిద్ధి మవాప్నోతి యథాతే బ్రహ్మాదినః । ఇతి శ్రీకూపప్రతిష్ఠా ప్రయోగస్సమాప్తః ।

అథ వ్రతకథారంభః

శ్లో॥ పురాకృతయుగేసర్వే మునయశ్శౌనకాదయః । నిరీక్ష్య సూతంప్రోచుస్తే జగన్మంగళకారణః॥ శ్లో॥ సర్వజ్ఞ సూతసకల ధర్మాధర్మవిచక్షణ । జ్ఞాతంతవకృపాయోగ ప్తటాకస్థాపనంశుభం । ఇదానీం శ్రోతుమిచ్ఛామ కూపస్థాపనజం ఫలమ్ । మహాత్మాపుణ్యభావేనభవంతి కృతినోపి । సప్తసంతానజైః పుణ్యై రేధమానాస్తపస్వినహః ।

తా॥ పూర్వము కృతయుగమందు శౌనకాది మహామునులు సూతులవారినిజూచి స్వామిన్ దెలిసిన ఓ సూతుఁడా ! నీకృపచేతటాక నిర్మాణముచేయు క్రమముఁ దెలియఁబడెను. ఇప్పుడుకూపస్థాపన విధినిఁ దెలిసికొనుటకు వేడుచున్నాము. సప్త సంతానములచే గలుగు పుణ్యములచే వృద్ధినొందు మహానుభావులు భూలోకమందు కృతకృత్యులుగదా.

శ్లో॥ కూపస్థాపనమేకన్నః కృత్స్నంవద కృపాన్వితః । సూతః॥ శృణ్వంతు మునయస్సర్వే దుఃఖౌఘవినాశనం । అనంతపుణ్యఫలదం సర్వయజ్ఞఫలావహం । అశ్వమేధ శతైస్తుల్యం కూపస్థాపనముత్తమం । యస్యనిర్మాణమాత్రేణ పుమాన్ స్వర్గఫలంలభేత్ । నిర్జలేకూపమాశ్రిత్య జలయంచ్ఛతియః పుమాన్ । తందేవాః జీవితస్థాం తేలోష యంతి సుధాజలైః । దివ్యంవిమానమారోప్య సయక్షగరుడోరగాః దివ్యైరప్సరసాంగానైః నయంతి స్వర్గముత్తమమ్ ।

తా॥ ఈ కూపస్థాపమును దయతో మాకొసంగుమని శౌన కాది మునులడుగగా సూతుఁడిట్లనియె;— ఓ మునులారా! సమస్త పాపహారంబును. బహుపుణ్యప్రదంబును సమస్తయజ్ఞ తుల్యంబును. నూఱశ్వమేధఁబులతో సమానంబగు కూపస్థాపనంబు ఉత్తమంబని చెప్పఁబడెను. జలములేనిచో నేపురుషుఁడు కూపంబుద్రవ్వి జలము నిచ్చునో అట్టిపురుషుని శరీరాంతమందు దేవత లతని విమానంబున నిడి దివ్యంబగు అప్సరోగానంబు ప్రకాశించుచుండ గరుడోరగయక్షు లతో గూడుకొనిన వారై అమృతంబును నిచ్చుచు స్వర్గంబును బొందింతురు.

శ్లో॥ యావత్కూపస్థముదకం గ్రీష్మవాన్యత్రివాజనాః । పిబంతితావద్దివ్యానాం శరదాం స్వర్గతిర్భవేత్ ॥ పురాధర్మాత్మజ శ్శ్రీమాన్ రాజ్యంకుర్వన్ యథావిధి । భ్రాతృభిస్సహితో వీరః కూపానిసు బహూన్యసౌ । కృత్వాగ్రీష్మేజలార్తానాం మనూజానాం యదీప్సితం। పానియం దాతుకామోసౌ రాజాచింతా పరోభవేత్ । సగత్వాజాహ్నవీ తీరం గంగాయాః సలిలంతదా । దృష్ట్వాస్వల్పంతతశ్చక్రే గ్రామేషు నిఖిలేష్వయం । యత్రివాద్య మహాత్మానో మునయః పుణ్యచారిణః। వసంతి పుణ్యక్షేత్రేషు తేషుతేషు మహాయశాః । కూపానినిర్మమాణోసౌ తేషుచక్రేనిరామయం। తతస్సర్వేమహాత్మానః మునయః పుణ్యచారిణః। స్వేషాం వైదికకర్మాణి నిత్యకర్మాణియానిచ। ఆదిత్యావైశ్వదేవాది పితృతర్పణతత్పరాః । స్నానసంధ్యాదియత్కర్మకూపస్థైర్వారిభిస్తదా। కృతాసంతుష్టమనసః ధర్మపుత్రమరిందమం। సంస్తూయన్నిత్యమాశీర్భిః నృపమేనమపూజయన్ ।

తా॥ ఎంతకాలము త్రవ్విన కూపోదకమును గ్రీష్మకాలమందు గాని ఇతర కాలములందుగాని జనులు పానము జేయుదురో అన్ని దివ్యవర్షంబులు స్వర్గలోకంబున అపుణ్యపురుషుడుండును. పూర్వకాలంబున ధర్మరాజు తమ్ములతో కూడ రాజ్యముచేయుచు అనేకంబులగు తటాకంబుల నిర్మించి గ్రీష్మకాలమందు జలములేని జనులకుఇష్టమైనంత దివ్యోదకంబును కలుగజేయువలెనని తలంచి గంగానదీసమీప

బునకుఁజని గంగయందు జలము లేకుండుటచే మహాత్ములగు ముని లుండు గ్రామములందు బహు కూపములను నిర్మించి వారిబాధలను దొలగించెను. ఆమునులా జలంబులచే నిత్యనైమిత్తిక కర్మలను పితృ తర్పణ స్నాన పానాదుల నాచరించి అధర్మ తనయుని బహువిధములఁ గొనియాడిరి.

సూతః॥శ్లో॥ పూజితస్తైర్మహాప్రవరః జగామైకంపురింతతః । తత్రతత్రస్థా మునింవిపం క్లిశ్యమానం దరిద్రితః । సత్యవాదినమాపన్నం వాక్య మూచే యుధిష్ఠిరః। కిమర్థత్వం మునివర క్లిశ్యసేకించనః పరమ్॥

తా॥ అటుపిమ్మట నామునులచే పూజితుఁడై ధర్మరాజొక పురంబునకుఁజనియె. అచ్చట దారిద్ర్యంబుచే పీడితుఁడగు ఒకవిప్రుని జూచి ఓ విప్రుఁడా ! నీవెందుకిట్లు దారిద్ర్యంబు నొందెదవని యడుగగా ముని యిట్లనియె.

శ్లో॥ పురాజన్మని రాజేంద్ర ద్విజోహంసధనోభవం । యస్య కస్యనమత్తోభూ పకారస్తుకశ్చన । తతఃకశ్చిద్ద్విజవరః వేదవేదాంగ పారగః । గ్రీష్మేణబాధ్యమానస్సన్ వైశాఖేమాసిభానునా । తీవ్రేణ తప్తగాత్రస్సన్ అనశ్నన్నపరాహ్ణకే । మద్గేహమేత్యపాపేన సధనేన మయామదాత్ । యాచమానోజలంపశ్చా ద్రిక్తాప్యపతునిర్యయా । సశప్త్వామాంమునిః క్రోధాత్ దరిద్రోయమితిబ్రువన్ ।తమహంపునరా గమ్య యథావిధి పరిష్కృతం । జలందత్వాతతిథ్య మదదంవినయా న్వితః। శాపస్యమోచనందేహి భగవన్ ద్విజవత్సతిథ్య మదదంవినయా విప్రస్త్వేవమూచే మహాయశాః । యదాత్వాం ధర్మజోరాజా ప్రాప్తః కూప సహాస్రిదః । ఏకకూప కృతంపుణ్యం ప్రయచ్ఛతి దయాన్వితః । తథా దరిద్రాన్నిర్ముక్త స్సర్వపాపైర్వివర్జితః। సర్వధర్మ వరోభూత్వా స్వర్గలోకే మహీయసే॥

తా॥ ఓ రాజశ్రేష్ఠుఁడా ! పూర్వజన్మంబున నేనొక ధనవంతుఁ డనగు ద్విజుఁడనై యుంటి. నాచే నెవరికిని యెట్టియుపకారమును లేకుం డెను. ఒకనాఁడు వేదాంగములను జదివిన బ్రాహ్మణుఁ డొకఁడు గ్రీష్మపీడితుడై వైశాఖంబున సూర్యకిరణంబులచేఁ బరితపింపఁబడి అప

రాహ్ణంబున మద్గేహంబునకుఁజేరి నాచేసత్కృతుండుగాక కోపితుండవై దరిద్రుఁడవుగమ్మని శపించెను. నేనా వాక్యంబులు విని వినమ్రితుండనై యెదురేగి శిశికోదకంబుల నావిప్రుని సేవదీర్చి యాతిథంబొసంగి ప్రసన్నుం జేసి శాపవిమోచనంబిమ్మని వేడిన నా విప్రుఁడిట్లనియె. బహు కూపంబుల నిర్మించుచున్న ధర్మరాజు ఎప్పుడు నీకొఱకొకకూపదాన ఫలంబు నొసంగునో యప్పుడు దరిద్రంబుచే విడువఁబడినవాఁడవై స్వర్గ లోకమందు నివసించగలవు.

శ్లో॥ ఇదానీంత్వత్ప్రసాదేన శాపాన్ముక్తో యథాత్వహం । తథా మయి దయాంకృత్వా ప్రీణయస్వమహాప్రభో । ఇతివిప్రో ధర్మసుతా త్కూపపుణ్య మవాప్తవాన్ । సదారిద్ర్యాద్వినిర్ముక్త స్స్వర్గమంతే యయౌద్విజః ।

తా॥ ఓ ధర్మరాజా ! ఇప్పుడు నీచే నేనెట్లు శాపవిముక్తుఁడ నగుదునో అట్లను గ్రహింపుఁడనఁగా ధర్మతనయుండును కూపఫల దానంబొసంగి ఆవిప్రుని కృతార్థునిఁజేసె ఆ విప్రుఁడును దారిద్ర్య నిర్ముక్తుఁడై దివికరిగెను.

ఇతి శ్రీ భవిష్యోత్తరపురాణే ప్రథమాధ్యాయస్సమాప్తః॥

అథ ద్వితీయోఽధ్యాయ ప్రారంభః

శ్లో॥ అథా తస్సంప్రవక్ష్యామి మునయ శ్శృణుతాదరాత్ । పురాభూరిశ్రవో నామ విప్రః పరమనిర్ధనః ।కుటుంబీ వాసశీలశ్చ దరిద్రః కృపణోశుచిః । స్వగ్రామేసంస్థితో నిత్యం దారాపుత్ర సమన్వితః । భిక్షాటనపరోభూత్వా కుటుంబంపోషయత్యసౌ । సకదాచిత్ మహా। క్షామే సంప్రాప్తే భయమాశ్రితః । ద్వాదశాబ్దగతాక్షేమే బహు దుఃఖ పరోభవేత్ । రాజ్యేతస్మి న్నపర్జన్యో ప్రవర్షద్వాదశాబ్దకం । పిపాసాభర్యర్థి తాస్సర్వే లేభిరేనజ్వలంక్వచిత్। తతస్సవిప్రో మేధావి స్వగ్రామజనరక్షణే। మతింకృత్వాసముత్థాయ భిక్షాచర్యపరోభవేత్। సంపాద్య ధనమేణోయం నిర్మమే కూపముత్తమం । గ్రామేతస్మిన్

తతో విప్రః తత్రైవ కృతసంశ్రయః। ప్రీణం కృత్వాస పాంథాన్ గ్రామస్థాంశ్చామృతోపమైః । కూపస్థవారిభిర్నిత్యం తోషయామాసధర్మతః । గవామప్యేవ పానీయం కూపాత్తస్మాద్విశేషతః । నిపానం కారయిత్వాయం స్వాయంప్రాత స్సమాహితః। తస్మిన్నిక్షిప్య సుజలం తోషయామాసగాస్సదా ॥

తా॥ ఓయనులారా! పూర్వకాలమున భూరిశ్రవుండను నొక విప్రుండుగలడు. అతండు దరిద్రుండును. కుటుంబియు పాపశీలుండును, లుబ్ధుండును అయి స్వగ్రామంబున దారాపుత్రాదులతో నివసించుచు భిక్షాటనంబుచే కుటుంబమును పోషింపుచుండెను. ఇట్లుండ పన్నెండు సంవత్సరములు ఘోరంబగు క్షామంబు సంప్రాప్తంబయ్యె. ఆరాజ్యంబున మేఘుండు వర్షించకుండటవలన జనులు దప్పిచే పీడితులై యెచ్చటను నుదకమును పొందనైరి. అప్పుడు భూరిశ్రవుండనువిప్రుడు స్వగ్రామమందుండు జనులను రక్షింపగోరి తిరిపమెత్తి కొంతధనము నార్జించి ఆగ్రామమును నుత్తమమగు కూపమును నిర్మించి ఆ కూప సమీపమున నివసించినవాఁడై పానీయశాలికనొనర్చి పాంథులకును, గ్రామస్థులకు, అమృతతుల్యంబునగు ఆకూపోదకంబు నొసంగి సంతుష్టులను జేసెను గోవులకును కూపోపరిభాగంబున గాడినేర్పర్చి సాయంప్రాతః కాలములయందు గోవులను దివ్యజలంబుల నొసంగెను.

శ్లో॥ సర్వేత్యజ్య నిత్యకర్మాణి జలదాన పరోభవేత్ । తతః కతి వర్షైర్గేవ దినైస్తుష్టో మహేశ్వరః । బ్రాహ్మణరూపమాస్థాయ ఘర్మార్తశ్చపిపాసితః । బహ్వధ్వానం పరిక్రమ్య కూపాంతిక ముపాగమత్ । తందృష్ట్వా సశుచిర్విప్రః స్నాపయిత్వా ప్రయత్నతః । కరుణామృత కల్లోల సంకులాపాంగవీక్షణైః । విప్రంనిరీక్ష్యదయయా విచేతసమివాగతం । తీర్థం తస్మైప్రదత్వా శాంతబాధతదాద్విజం । ప్రణమ్య నివతోభూత్వా భోజయామాసభక్తితః । తతస్సంతుష్టహృదయః హరి సంద్విజముక్తవాన్ । ప్రీతోహంజలదానేనకూపసంస్థాపనేనచ వృణీష్వ వరమిష్టంతే దాస్యామిద్విజసత్తమం । ఇత్యుక్తసద్విజోవిప్రం హరిం విజ్ఞాయతత్వతః మోక్షం దేహీతి విప్రేంద్రః హరింప్రోవాచభక్తితః

హరి స్తస్మై దయాయుక్త స్తంవిప్రబహుజన్మసు । వృజినౌకసమాయుక్తం జ్ఞానభక్త్యాదివర్జితం । విజ్ఞానకృపయాయుక్తః కూపసంస్థాపనాద్ధరిః । వైకుంఠపదవీంతస్మై దిదేశకృపయాహరిః । తతస్సవిప్రోదేహంతే జలదానప్రభావతః । కూపసంస్థాపనాశ్చైవ వైకుంఠనిలయం యయౌ । తత్రముక్తామహాత్మానః ధార్మికంజలదంతథా । పత్యాజగ్ముః హరిశ్చాపి తుష్టువేతంద్విజంతదా । జలదానకృతంపుణ్యం కూపసంస్థాపనేనచ । ప్రపానిర్మాణజనితం తుష్టువేపరమేశ్వరః । నగోదానసహస్రస్య పభూదానశతస్యచ । కన్యాదానదశతస్యాపినవిద్యేత ఫలంత్విదం । కూపసంస్థాపనాద్యత్తు పుణ్యంవిందే మానవః । నాశ్వమేధ శతైస్తత్స్యాదిత్యువాచ హరిస్తదా ॥

తా॥ ఆవిప్రుఁడు నిత్యకర్మల నిర్వర్తించి జలదానమునిచ్చుచు కొన్నిదినములలో బ్రాహ్మణరూపధారియై దప్పికగొని దూరమార్గము నడచి వచ్చిన పరమేశ్వరునిచేత కూపసమీపంబునఁ జూడఁబడెను. ఆవిప్రుండును బ్రాహ్మణరూపధారియగు పరమేశ్వరుని స్నానముచేయించి శీతలోదకంబులనిచ్చి దయార్ద్రదృష్టిచే జూచి ఆతిథ్యంబొసంగెను. అటుపిమ్మట సంతుష్టహృదయుండై హరి ఓవిప్రుఁడా ! నీజలదానముచేను కూపస్థాపనంబుచేతను తృప్తిబొందితిని. నీకిష్టమగు వరమును వేడుమనెను. అప్పుడు పరమేశ్వరునిగా నాతనిని వెఱింగి మోక్షంబిమ్మని యడిగెను.విష్ణు వావిప్రుడు అనేక జన్మములపాపసంఘములు కలవాడగుటయు నజ్ఞానభక్తులు లేనివాఁడగుటవలనను కొంచెము విచారించి కూపసంస్థాపన జలదానంబులచే నితండుపవిత్రుడనియెంచి వైకుంఠపదవి నతనికిచ్చెను. ఆవిప్రుండును దేహాంతంబున జలదానప్రభావంబునను. కూపసంస్థానంబునను విష్ణులోకంబునకరిగె అచ్చట ముక్తులగు మహానుభావు లితఁడుపరమధార్మికుఁడని విష్ణుమూర్తితో గూడ నెదురేగిరి. అప్పుడు జలము నిచ్చుటవలనను, కూపప్రతిష్ఠఁజేయుటవలనను, చలివేంద్రలిడుటవలనను కలిగినఫలమునువారి బహువిధముల ప్రస్తుతించెను. కూపసంస్థాపనంబువలన కలిగిన ఫలంబునకు నాటి గోదానసహస్రంబులుగాని, భూకన్యాదానశతంబులుగాని సమా

నంబులు గానేశవనియు. కూపవం స్థాపవంబువలన కలిగి ఫలంబుఅశ్వ మేధశతంబువలనను గలుగదని శ్రీహరి చెప్పెను.

ఇతి శ్రీ భవిష్యోత్తరపురాణే కూపకల్పేద్వితీయోధ్యాయ స్సమాప్తః.

అథ తృతీయోధ్యాయ ప్రారంభః

సూతః॥శ్లో॥ శృణ్వంతుమునయస్సర్వే పురాగౌర్యామహేశ్వరః। పృష్టః పరమధర్మజ్ఞఃప్రోవాచ విధి ముత్తమం। కూపప్రతిష్ఠాం విధివ ద్వక్తుకామోమహేశ్వరః ॥ పార్వత్యువాచ ॥శ్లో॥ భగవన్ దేవదేవేశ త్వయా ప్రోక్తాః ప్రయత్నతః। తటాకధననిక్షేప బ్రహ్మస్థాప్యశివాలయై కర్తవ్యా విధయస్సర్వా స్సర్వాఘౌఘవినాశినీః। ఇదానీం శ్రోతుమిచ్ఛామి భగవన్ కరుణాకర। కూపప్రతిష్ఠాంవిధివత్ శశిశేఖరమేవద। ఇత్యుక్తస్సహరోదేవ్యా పార్వత్యాసుగుణాకరః కూపప్రతిష్ఠాంవక్ష్యేహం శృణు పర్వతనందిని।

తా॥ ఓ బ్రాహ్మణులారా! పూర్వమందు పరమధర్మజ్ఞుఁడగు మహేశ్వరుఁడు పార్వతిచే నడుగబడి కూపప్రతిష్ఠావిధానమును సవిస్తరముగ చెప్పెను. అదియెట్లనిన; పార్వతి యడుగుచున్నది, దేవా! భగవంతుఁడవగు నీచే తటాకస్థాపనము. ధననిక్షేపము. బ్రహ్మస్థాప్యము శివాలయప్రతిష్ట మొదలగువిధులు యథావిధిగా చెప్పఁబడినవి. ఇప్పుడు కూపప్రతిష్ఠాపనవిధిని విననోరుచున్నాను. అని పార్వతియడుగగా పరమేశ్వరుఁడు జెప్పుచున్నాఁడు. ఓపార్వతీ! కూపప్రతిష్ఠావిధిని చెప్పుచున్నాను వినుము.

శ్లో॥ ఉత్తరాయణగే సూర్యే శుభే పంచాంగశుద్ధిజే! సుముహూర్తేవరోధీమాన్ స్నాత్వాశుచి రలంకృతః। పుణ్యాహవాచనం కృత్వా విద్వద్భిర్బ్రాహ్మణైస్సహ। సహితో వేదసంఘోషైః కూపస్థానం సమాగతః। తత్రకూపం ఖనిత్వాదౌ హరిస్మరణపూర్వకం। కూపప్రతిష్ఠాసిద్ధ్యర్థం బ్రాహ్మణై ర్బంధుభిస్సహ। పూజయిత్వా గణపతిం వరుణంచ యథావిధి। పుణ్యాహవాచనంకుర్యాత్ స్వనఃకూపవిశుద్ధయే।

తపఃప్రతిష్ఠాంకూపస్యకుర్యాన్నదాయథావిధి। తతాౄ్తిగ్వరిణంకుర్యా ద్విధినా కూపసన్నిధౌ। తతో నాందీనమార్భ్యథ మంటపారాధనంతతః। ప్రతిమాశోధనంపచ్చాన్నవగ్రహాసుపూజనం। అష్టదిక్పాల కాహ్వానం కుర్యాన్నియమపూర్వకమ్ రంభా స్తంభై రలంకృత్యరంగవల్లీశ తైరపి। తోరణైర్విధై ర్యమైః తత్ర అలంకృత్య వేదికాం। తండులాన్యపిధాన్యాని యువవ్రీహిముఖాంచ।యథాశక్త్యావినిక్షిప్య కుర్యాద త్రిమంటపం। నూతనంవస్త్ర మాస్తీర్య చతుర్వింశతి హ స్తకం। అష్టాదశసువర్ణాని కలశాని యథావిధి। స్థాపయేచ్చయథాశక్త్యా తామ్రమాంరజితానివా। కర్ష మాత్రసువర్ణేన తదర్థానవా పునః। ప్రతిమాః కారయిత్వాచ హ్యష్టాదశయథావిధి। కలశేషువినిక్షిప్యసవ స్త్రేషు యథావిధి। మాట పస్యసమీపేతు నిక్షిపేజ్జలచారిణః। కలశేషుచసర్వేషు పంచామృత సమన్వితం। పంచపల్లవమాస్తీర్య నవరత్నానిధాపయేత్। ఈశాన్య భాగేసంస్థాప కలశంవరుణస్యచ।

తా॥ సూర్యుడు ఉత్తరాయణమందుండగా పంచాగశుద్ధిగల శుభ ముహూర్తమందు బ్రాహ్మణులతో కూప సమీపమునకుపుల్లి అచ్చట పుణ్యాహవాచనముచేసి నూతినితవ్వి అటుపిమ్మట బ్రాహ్మ ణులను బంధువులను బిలిచి కూపప్రతిష్ఠాసిద్ధికొఱకు విఘ్నేశ్వరపూజ పుణ్యాహవాచనములను జేసి కూపప్రతిష్ఠను ఆచరించవలయును.అటు పిమ్మట యథావిధిగా ఋత్విగ్వరణమును జేసి నాందీదేవతాహ్వానము జేసి మంటపారాధనము నుపక్రమింపవలయును. ప్రతిమాశోధనమును నవగ్రహ పూజనమును. అష్టదిక్పాల కాహ్వానమును జేయవలయును అటుపిమ్మట అరటిస్తంభములచేతనొక వేదిక నలంకరించి రంగవల్లుల నిడి తోరణాదులచే నలంకరించి తండులములు వ్రీహిమొదలగువానిని యథావిధిగా మంటపమొనర్చి ఇరువదినాలుగు మూరలుగల నూతన వస్త్రమునుబఱచి బంగారముచేతగాని, వెండిచేతగాని, రాగిచేతగాని నిర్మించబడిన పదునెనిమిది కలశములను మంటప మందుంచి ఆ లవముల యందు యెనుబది గురువింజగింజల యెత్తుగాని, అందు సగముగాని అందుసగముగానీ బంగారముతో శక్తికొలది ప్రతిమలను జేయించి

కలశములమీదనుంచి నూతనవస్త్రములుగా యుంచవలయును, ఈ మంటపసమీపంబున జలచరముల నుంచవలయును. ఈ మంటపమునకు ఈశాన్యభాగమందు వరుణ కలశమును ప్రతిష్ఠ చేసి పంచపల్లవములను నవరత్నములను పంచామృతములనుంచి పూజింపవలయును.

శ్లో॥ బ్రహ్మరుద్రేంద్ర వరుణ విష్ణూనాం కలశానిచ । గౌరీ లక్ష్మీసరస్వత్యోః రష్టదిక్పాలసంజ్ఞకాః । వాస్తోర్గణపతేశ్చైవ వరుణస్య యథావిధి । కలశాని ప్రపూజ్యాథ వేదాదీని ప్రపాఠయేత్ । రుద్రపారాయణంకృత్వా వరుణావాహనమాచరేత్ । తస్మిన్ క్షీరాన్నమాదేద్య కూపపూజాంచ కారయేత్ । యజమానప్రమాథేవ యూపంకుర్యా ద్విచతుర్ణః । నూతనంవస్త్రమావేష్ట్య కూపస్యాసితథా పునః । ప్రత్యగ చేలమాబధ్య వరుణావాహనమాచరేత్ । గృహ్యసూక్తంతథాచైవ ప్రతిష్ఠాసూక్తమేవచ । పారయేత్కూపనికటే బ్రాహ్మణైర్వేదపారగైః ॥ రాత్రౌ జాగరణంకుర్యాత్ ప్రాతస్స్నాత్వా శుచిస్తతః । అష్టనిక్షేపత్రాకభిర్నిఖనే తూర్కసన్నధౌ । సమిజ్యచరువ్రీహి ముఖైర్హోమంచ కారయేత్ । అష్టోత్తరశతందద్యా ద్వరుణాయాహుతీస్తతః ॥

తా॥ బ్రహ్మయొక్కయు, రుద్ర- వరుణ-విష్ణువులయొక్కయు గౌరీ లక్ష్మీసరస్వతులయొక్కయు అష్టదిక్పాలకులయొక్కయు, వాస్తు గణపతులయొక్కయు. ప్రధాన వరుణునియొక్కయు కలశములను పూజించి వేదపారాయణాదిము రుద్రపారాయణాదికము మొదలగు వానిని చేయవలయును. మంటపదేవతలయొక్క పూజాదికమును వేదోక్త విధిగా జరిపి క్షీరాన్నమును నివేదనము జేసి కూపపూజను జరుపవలయును. యజమానునియొక్క ప్రమాణముచేత యూపమును స్థాపించి కూపయూపములకు నూతనవస్త్రములను జుట్టి వరుణావాహనము జేసి గృహ్యసూక్త ప్రతిష్ఠాసూక్తములను కూపసమీపమందు వేదవేత్తలగు బ్రాహ్మణులతో గూడ పారాయణము జేసి ఆ రాత్రి జాగరణము చేయవలయును. మ: అం పినమునందు స్నానము జేసి నూతికి నెనిమిది దిక్కుల యందు జె:డాలను పాతి సమిదాజ్య చరువ్రీహులచేత హోమమును జేసి వరుణదేవతకు నూటయెనిమిది ఆహుతుల నివ్వవలయును.

శ్లో॥ ఇమం మేవరుణే త్యేవం తత్వాయామీతి మంత్రతః।త్వన్నో అగ్నేతి మంత్రేణ సత్వన్నో అగ్న ఇత్యపి । యచ్ఛిద్ధీతిచ మంత్రేణ ఉదుత్తమ మిత్యపి । అవతే హేడవరుణ ఇతిమంత్రేణవై తతః । ఉద్వయం చేతి మంత్రేణ ఉదుత్యమితి మంత్రతః । చిత్రం దేవేతి మంత్రేణ పునరష్టోత్తరం శతం । జుహుయాదాజ్య చరుభిః ప్రత్యేకం ద్వాదశాహుతీః । నవగ్రహోక్తమంత్రైస్తు అష్టావింశతి సంఖ్యయా । జుహుయాదాహుతీస్తస్మై ద్వాస్తుహోమం ప్రకల్పయేత్ । అష్టావింశతి వారైస్తు చరుణావిధి పూర్వకం । ఇంద్రాదీంశ్చ తతో హుత్వా జయాదీన్ జుహుయాత్తతః। అష్టదిక్షు చకూపస్య ఇంద్రాదీనాం బలిహరేత్। పూర్ణాహుతిం తత ః కృత్వా మార్జనంకారయత్తతః । ప్రదక్షిణనమస్కారాన్ కృత్వా కూపస్యభక్తితః । గోదానమాదౌ కృత్వాథ దశదానాని కారయేత్ః। దానాని షోడశాన్యేవం కుర్యాద్విప్రేభ్య ఏవచ । మత్స్యమండూక మకర కూర్మాన్ కృత్వా సువర్ణతః। తతస్తు కూపమాసాద్య ప్రాఙ్ముఖో మంత్రపూర్వకం । భేకమండూక కూర్మాదీన్ నిక్షిపేత్కూపవారిణి । కలశానితతో దద్యాత్తు దద్యాన్మంటపముత్తమం । కలశస్థైస్సుభైర్దివ్యైః జలైస్సమార్జయేత్తతః । హోమేపాత్రం తతో గద్యాదాచార్యాయ విచక్షః । కలశోదకమాపూర్య తద్దద్యా బ్రాహ్మణాయచ! బ్రాహ్మణాన్ భోజయేత్పశ్చాదాశీర్వాదన పూర్వకం । తతస్తు పాకుతం వారి దద్యాదీశ్వరతృప్తయే। తత్సద్బ్రహ్మార్పం ప్రోక్త్వా చాతుర్వర్ణ్యాంశ్చ భోజయేత్। భోజయేచ్చ తథైపాంథ పంగుమూకాది కానపి। శక్త్యాదద్యాద్వసుతతః ప్రతిమావస్త్రసంయుతాన్ । కలశాన్ బ్రాహ్మణేభ్యశ్చ దద్యాద్దక్షిణయాసహ । ఏవంకృత్వా కూపసంస్థాం బ్రహ్మలోకే మహీయతే।య ఇదం శృణుయాద్విప్రః లిఖేద్వా సుసమాహితః । ప్రవదేద్వా బ్రాహ్మణేభ్యస్సచానంత ఫలంలభేత్ । ఇత్యుక్త్వా పార్వతీం దేవహః పినాకీప్రమథైస్సహ। తయాసంపూజితో భక్త్యా ప్రీతో భూచ్ఛశిశేఖరః

తా॥ ఆటుపిమ్మట ఇమం మే వరుణ. తత్వాయామి, త్వన్నో అగ్నే సత్వన్నో అగ్నే. యచ్ఛిద్ధి, ఉదుత్తమం అవతే హేడ ఉద్వయం, ఉదు

త్వం, చిత్రిదేవానాం అనుమంత్రములచేత అష్టోత్తర శతమగునట్లు ప్రత్యేకము ౧౨ పన్నెండుపరియాయములు హోమము చేసి నవగ్రహ మంత్రములచేత ఇరు దియెనిమిది పరియాయములు వాస్తుహోమము ఇరువదియెనిమిది పర్యాయములు చరువుచే హోమమును జేయవలయును. పిమ్మట ఇంద్రాదిహోమమును జయాదిహోమములను జేసి నూతికి నెనిమిది దిక్కులయందు ఇంద్రాదిదేవతులకు బలిహారణమిచ్చి అటుపిమ్మట పూర్ణాహుతి మార్జనములను చేసికొని కూపమును ప్రదక్షిణనమస్కారములను చేసి గోదానముతో గూడదశదానములను షోడశ మహాదానములను జేసి మత్స్య మండూక మకర, కూర్మాజలచరములను, బంగారముతో బాగుచేయించి ఆకూపోదకమున ప్రాబ్మక ముగా నుంచవలయును. కలశమంటపదానమిచ్చి కలశోదకములచే మార్జనము చేయించుకొనవలయును. అకలశోదంములను పానము చేసి అకలశములను బ్రాహ్మణులకియ్యవలయును. అటుపిమ్మట బ్రాహ్మణాశీర్వాదము బ్రాహ్మణసమారాధనము చేయవలయును. తత్సద్బ్రహ్మార్పణమని ఈశ్వరప్రీతిగా నక్షతలుసహితము నుదకమును విడువవలయును. పిమ్మట చాతుర్వర్ణ్యమును, గ్రుడ్డి, కుంటి చెవిటి, మూకవాండ్రకు అన్నమిడి దక్షిణనివ్వవలయును. అనంతరంబున ప్రతిమావస్త్రకలశములను బ్రాహ్మణు కియ్యవలయును. ఈరీతి కూపస్థాపనము నుచేసిన పురుషుడు బ్రహ్మలోకమందుండగలడు. యెవ్వరీకల్పమును వినుచున్నారో బ్రాహ్మణులకు చెప్పుచున్నారో వారికిఅనంతఫలము గలదు. ఇట్లు పార్వతికి శివుడు కూపప్రతిష్ఠావిధిని జెప్పి ఆమెచే పూజితుడై సంతసించెను.

ఇతి శ్రీభవిష్యోత్తరపురాణే కూపకల్పే తృతీయోధ్యాయ స్సమాప్తః.

కూపకల్పం సమాప్తమ్.

వాపీ కూప తటాకాది నిర్మాణము

శ్లో॥ అనూరాధా మఘా హస్త రేవతీ ష్వుత్తరాత్రియే ।
రోహిణీయుగళే పుష్యేధనిష్ఠాద్వితయే తథా ॥ పూర్వాషాఢాభిధేచైవ
శుభేమాసి శుభేదినే। వాపీ కూప తటాకానా మారంభః కథితో బుధైః ॥

తా॥ అనూరాధ, మఘ, హస్త, రేవతి, ఉత్తర. ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి, మృగశిర, పుష్యమి, ధనిష్ఠ, శతభిషము, పూర్వాషాఢ యీనక్షత్రములయందును, శుభమాస శుభదినముల యందును వాపీ కూపతటాకాది నిర్మాణమున కారంభించుట ప్రశస్తమని పెద్దలచే చెప్పఁబడియె. ఇదిగాక వాపీ కూప తటాకాదీనిర్మాణము గృహమునకుగాని. గ్రామునకుగాని, ఆగ్నేయ, దక్షిణ, నైరృతి, వాయవ్య దిక్కులందును, గృమధ్యమందును కూపమునుద్రివ్వ నచో దుష్టఫలముగలడు. తక్కిన దిక్కులయందు శుభము. మాఘాది అయిదుమాసములు శుభప్రదము. శుక్లపక్షమునందును, ౨-౩-౫-౭-౧౦-౧౩ యీ తిథులయందును. సోమ- బుధ- గురు- శుక్రవారములయందును, పూర్ణజలరాసులయందును. శుభగ్రహములు బలవంతులై యుండగాను ప్రారంభింపవలయును.

శ్లో॥ అర్కరాశౌ జలం శూన్యం పాషాణశ్చాపి దృశ్యతే ।
జలరాశిగతే చంద్రే శుక్రేవాపి విశేషతః ॥

తా॥ సూర్యుఁడున్న రాశియందు ఇంకిపోయినట్టి జలము అగపడును (నాపరాయి) చాపరాయిన్నీ కనఁబడును. చంద్రుఁడు పూర్ణరాశియందుండగాను, శుక్రుడయినను జలరాశియందుండగాను విశేషముగా జలము చూడఁబడును, తక్కిన విషయములు పెద్దలవలన దెలియవయును.

అథ కూప చక్రమ్.

శ్లో॥ సూర్యస్య భుక్తనక్షత్రా ద్రామాష్టకనవాష్టకం । అశుభంచశుభం జ్ఞేయంకూపచక్రేక్రమేణభే ॥ కూపచక్రంసూర్యభుక్తభాక్
3 అశుభః ౮ శుభః. ౯ అశుభః. ౮ శుభః । [అభిజిన్సహ]

కూప ఖనన విధి. (వాస్తుశాస్త్రే))

స్థల మధ్యభాగమందు కూపమును త్రవ్వినయెడల ధననాశనము కలుగును. ఈశాన్యభాగమందు పుష్టియును, తూరుపున ఐశ్వర్యవృద్ధియును, ఆగ్నేయమున పుత్రనాశనమును, దక్షిణమున స్త్రీనాశనమును పశ్చిమమున మరణమును. వాయువ్యదిగ్భాగమున సంపత్ప్రదయును. ఉత్తరదిక్కున సౌఖ్యమును కలుగును. రోహిణీనక్షత్రము మొదలు చంద్రుడున్న నక్షత్రమువరకు చక్రమును వైచి ఫలమును జూడవలయును. వ్యధనక్షత్రమందు కూపమును త్రవ్వినయెడల శీఘ్రముగ తియ్యని జలము కలుగును. తూర్పుదిక్కునందు స్వల్పజలముండును ఆగ్నేయమున నిర్జలమగును. దక్షిణమున మంచినీళ్ళు నిరృతిదిక్కున అమృతోదకము కలుగును. పశ్చిమమునందు మధుంజలముకలుగును వాయవ్యమున జలముకలుగదు. ఉత్తరమున శ్వాదుజలముకలుగును ఈశాన్యమందు కటికక్షారామ్లరసతుల్య జలముకలుగును.

సప్తభూమిలక్షణము.

సూర్యుడుండు నక్షత్రమునకు ౫, ౭, ౧౨, ౯. ౧. ౬ నక్షత్రములు భూమికినిద్రనుగలుగ జేయునవిగనుక యీనక్షత్రములయందు గృహ తటాక వాపీ కూపాదులను నిర్మింపగూడదు.

జలాశయారామ ప్రతిష్ఠా.

మృదు ధ్రువనక్షత్రమువందును, మూలానక్షత్రమునందును, విశాఖానక్షత్రమునందును శతతారయందును, శుభ వారమునందును, శుభతిధియందును పుష్పవాటికను నిర్మించుట యుత్తమము. సౌమ్యాయనమునందును, గురు చంద్ర శుక్ర బుధ హోరలయందును, మృదు క్షిప చర ధ్రువ నక్షత్రములయందును, ౪-౯-౧౪ తిధులు లేని దివసములయందును జలాశయమును, ఆరామమును, దేవతా ప్రతిష్ఠను చేయవలయును.

గ్రంధం సమాప్తమ్.